# ప్రయత్నం • గుమ్మడి రవీంద్రనాథ్

"యువర్ స్టోరీ అవార్డెడ్ ఫస్ట్ ప్రైజ్. కంగ్రాచ్యులేషన్స్."

పత్రికా సంపాదకుడి దగ్గర్నుండి వచ్చిన టెలిగ్రామ్‌లోని ఆ మాట చదవగానే చాలా థ్రిల్ అయ్యాడు ఉత్తేజ్.

ప్రత్యేకమైన శ్రద్ధా, కృషీలేకుండా యధాలాపంగా వ్రాశాడు దాన్ని. అయినా దానికి బహుమతి రావడం – అదీ ప్రథమ బహుమతి రావడంతో చాలా సంతోషంగా వుందతనికి.

పుట్టుకతోనే 'గ్రహణం' సోకి 'తాగ్రి పెదవి'తో కురూపిలా వుండే ఓ యువతి ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సు గురించి వ్రాసిన కథ అది. చీలి, పైకి తోసుకుపోయిన పై పెదవివల్ల మాట కూడా సరిగా పలకలేక, నలుగుర్లోకి వచ్చి కలివిడిగా మసలలేక, న్యూనతాభావంతో, బయటి ప్రపంచాన్నుండి తన్ను తాను 'వెలి' వేసుకుని, ఏకాకితనంతో బాధపడే ఆ అమ్మాయికి యాదృచ్ఛికంగా పరిచయమైన ఓ యువకుడు – ఆమెలోని కాంప్లెక్సుని పారద్రోలి, ధైర్యాన్నీ, ఆత్మవిశ్వాసాన్నీ నింపుతాడు! అతని 'కన్సర్న్', ఆమెలోని సెల్ఫ్‌పిటీని పటాపంచలు చేస్తుంది! తనకున్న ఆ వైకల్యం (హేర్‌లిప్) గురించి 'చింతించడం' మానేస్తుంది. వ్యక్తిగా తన 'ఎదుగుదల' వైపు దృష్టిని మరల్చుతుంది! స్పీచ్ థెరపీతో, కొన్ని పదాల్ని స్పష్టంగా పలకలేని ఆ 'ఇబ్బంది'ని అధిగమించి ఎల్ఎల్ఎమ్ చదివి జర్నలిజంలోకి అడుగు పెడుతుంది. ఎంతో తెగువతో వార్తాసేకరణ చేసి, ఇన్వెస్టిగేటివ్, బిజినెస్ జర్నలిజంలో ఎన్నో విజయాలు సాధించి, పాత్రికేయులంటే అవినీతిపరుల పక్కలో బల్లాలేనని ఋజువు చేస్తుంది! కొన్ని వేల కోట్ల రూపాయల దుర్వినియోగానికి సంబంధించిన ఒక 'కుంభకోణాన్ని' పసిగట్టి మొట్టమొదటిసారిగా ప్రచురించి, ఉత్తమ మహిళా జర్నలిస్టుకిచ్చే మీడియా ఫౌండేషన్ వారి అవార్డుని అందుకుని ఎంతో పేరుప్రఖ్యాతులు తెచ్చుకుంటుంది!!

ఈ ఇతివృత్తంతో, ఆ కథని చాలా శుభ శైలిలో వ్రాశాడు ఉత్తేజ్. ఆఫీస్‌నుండి త్వరగా ఇంటికివెళ్ళి భార్యకీ విషయాన్ని చెప్పాలని ఆత్రంగా వుంది అతనికి.

** ** **

ఓ ఇంగ్లీషు పత్రికలోని 'చైల్డ్‌కేర్' అన్న వ్యాసంలోని 'మీటింగ్ యువర్ బేబీస్ నీడ్స్' అన్న అంశాన్ని ఆసక్తిగా చదువుతోంది సౌరభ. అప్పుడు సమయం సాయంత్రం ఐదు దాటింది. పడమర కుటీరంలోకి పయనమవుతున్న సూర్యుడు, ఆనాటి ఆఖరి వెలుగుల్ని లోకం మీదకి విసుర్తున్నాడు – ఏటవాలుగా!

ఆ వ్యాసంలోని కొన్ని ముఖ్యమైన విషయాల్ని గుర్తుకోసం అండర్‌లైన్ చేస్తోంది సౌరభ.

స్కూటర్ చప్పుడు విని గేటువైపు చూసింది.

ఉత్తేజ్, స్కూటర్ పార్క్ చేసి గబగబా ఇంట్లోకి అడుగుపెట్టాడు.

తనకు ఎదురొస్తున్న సౌరభని గట్టిగా చుట్టేసుకుని బుగ్గమీద ముద్దుపెట్టుకుని 'నీకో గుడ్ న్యూస్' అన్నాడు.

"భర్తలో ఓ 'వికృతమైన కోణాన్ని' చూసిన షాక్‌కో ఏమోగానీ సౌరభకు కళ్ళు తిరుగుతున్నట్లుగా అయ్యి, తూలిపడిపోయింది. తన తండ్రి ప్రవర్తనకి కోపం వచ్చిందనుకుంటూను, కడుపులో బిడ్డ బయటకు వచ్చే ప్రయత్నం మొదలుపెట్టాడు."

"గుడ్‌న్యూస్ సంగతి తర్వాత. ముందీ పట్టు వదలండి. మునుపట్లా మీ ఎమోషన్సన్నీ ఎడాపెడా ప్రదర్శించేస్తే ఎట్లా? తొమ్మిదో మాసం ఇది. ఇక్కడున్న మీ పుత్రరత్నం ఇబ్బందిపడిపోతాడు" అంది సౌరభ.

"ఓ... సారీ! ఇది చూడు" టెలిగ్రాం భార్య చేతికిచ్చాడు ఉత్తేజ్ – కౌగిలివీడి.

దాన్ని చదువుతున్న ఆమె కళ్ళు ఆనందంతో మెరవడాన్ని గర్వంగా చూస్తున్నాడు ఉత్తేజ్.

"కంగ్రాట్స్! ఇంతకీ ఏ కథ? మాన్యుస్క్రిప్టు కాపీ నాకివ్వండో సారి చూస్తాను" అంది.

తన 'కథనరంగం' ఫైల్‌నుండి ఆ కథ తాలూకూ కార్బన్‌కాపీని తీసి భార్యకిచ్చాడు.

ఆ కథని అప్పటికప్పుడు వెంటనే చదివేసింది సౌరభ.

ఆ కథ కెన్నుకున్న ఇతివృత్తం బాగా నచ్చింది సౌరభకు. తనకున్న శారీరక లోపం (తాగ్రిపెదవి) చూసి సెల్ఫ్‌పిటీతో కృంగిపోయే ఓ స్త్రీ ఆత్మవిశ్వాసంతో ఉన్నతంగా ఎదిగి పేరుప్రతిష్ఠలు కూడా సంపాదించడం అన్న పాయింట్ ఆమెలోని 'స్త్రీ'ని బాగా ఆకట్టుకుంది.

హేర్‌లిప్‌తో వికృతంగా వుండేవారి పట్ల తన భర్త మనసులో అంత జాలీ అంత అక్కరా వున్నందుకు మనసులో గర్వపడింది!!

"చాలా బాగా వ్రాశారు" అది చదివి తనెంతగా ముగ్ధురాలయిందో తెలియపరుస్తున్నట్లుగా భర్త బుగ్గలమీద ముద్దుపెట్టుకుంటూ చెప్పింది సౌరభ.

** ** **

తొలిసారిగా మాతృత్వపు మధురిమ చవిచూడబోతున్న పులకరింత మనసును అల్లిబిల్లిగా అలుముకుంటున్నా, తన బాబు ఆలనాపాలనా చూసుకునే విషయం కొంత సమస్యాత్మకంగా వుంటుందేమోనన్న భయమూ కలుగుతోంది సౌరభలో. ఎందుకంటే, సౌరభ కూడా ఓ ప్రభుత్వరంగ సంస్థలో ఆఫీసర్‌గా ఉద్యోగం చేస్తుంది! ఇప్పుడంటే ఏదో మెటర్నిటీ లీవ్‌లో వుంది. ఆ లీవ్ అయ్యాక ఎలా అన్న ఆలోచన

ఆమెకు ఆందోళనగా అనిపిస్తోంది. వీళ్ళతోపాటే వుండి, బిడ్డను చూసుకోవడానికి, ఆమె తరపునగానీ, ఉత్తేజ్ తరపునగానీ పెద్దవాళ్ళెవరూ లేరు.

ఆ రోజు రాత్రి భోజనం చేస్తున్నప్పుడు ఉత్తేజ్ చెప్పాడు.

"మా ఆఫీస్‌లో వెంకటేశ్వరరావు అని సబ్‌–స్టాఫ్ ఒకతను వున్నాడు. మన బాబును చూసుకుంటూ మనతో పాటు మనింట్లోనే వుండేలా ఓ సర్వెంట్ ఎవరైనా దొరుకుతారేమో చూడమన్నాను. దానికతడు కొంచెం ఆలోచించి మా పెద్దమ్మాయి వుంది. దాన్ని తీసుకెళ్ళండి" అన్నాడు.

"వయసెంతుందంట ఆ అమ్మాయికి?" సౌరభ అడిగింది.






## విదేశ పర్యటనను తిరస్కరించిన సంజీవయ్య

దామోదరం సంజీవయ్య అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగా వున్న రోజుల్లో అమెరికన్ రాయబారి గాల్‌బ్రైత్ సంజీవయ్యను అమెరికా పర్యటించవలసిందని ఆహ్వానించారు. కానీ, సంజీవయ్య ఆ ఆహ్వానానికి ఒప్పుకోలేదు. "నేను మా దేశంలో చేయవలసింది చాలా వుంది" అని అంటూ గాల్‌బ్రైత్‌కి థాంక్సు చెప్పారు. రాష్ట్ర సహకార మంత్రిగా వున్నప్పుడు కూడా విదేశాలు వెళ్లటానికి సంజీవయ్యకు ఆహ్వానాలు వచ్చాయి. కానీ, వాటిని కూడా ఆయన వినియోగించుకోలేదు. "సహకార రంగంలో మన భారతదేశం ముందంజలో వుంది. అందువల్ల విదేశాల్లో నేర్చుకునేదేముంది?' అని సంజీవయ్య అభిప్రాయపడేవారు. అనవసరంగా విదేశ పర్యటనలు జరిపి ప్రభుత్వం డబ్బు ఖర్చు చేయడం సంజీవయ్యకు ఇష్టంగా వుండేదికాదు.

"పద్నాలుగుంటాయట. పేరు దుర్గ అని చెప్పాడు. రేపు ఉదయం మనింటికి తీసుకు వస్తానన్నాడు. నువ్వు చూడు. పర్లేదనుకుంటే జీతం అదీ మాట్లాడుకోవచ్చు."

'తను శుభ్రంగా వుంటూ బాబుని జాగ్రత్తగా చూసుకోగలిగితే చాలు' తనలో తాను అనుకుంటున్నట్లుగా చెప్పింది సౌరభ.

** ** **

ఆ మర్నాడు ఉదయం ఎనిమిది గంటలప్పుడు వచ్చాడు – ఆ వెంకటేశ్వరరావు అనే అతను – కూతుర్ని వెంటపెట్టుకుని.

ఆ పిల్లను చూడగానే అసంకల్పితంగా నుదురు చిట్లించాడు ఉత్తేజ్.

"మా పెద్దమ్మాయమ్మా. పేరు దుర్గ" సౌరభతో చెప్పాడు వెంకటేశ్వరరావు.

ఆ పిల్ల పై పెదవి చీలి, పళ్ళు కనిపిస్తూ నోరు, వికృతంగా వుంది!! రెండు జడలు వేసుకుని చక్కగా కుదురుగా వుంది. ఆ అవలక్షణం ఒక్కటీ తప్ప!

"చిన్నప్పుడు గ్రహణం పోయి..." వెంకటేశ్వరరావు చెప్తుంటే,

"కూర్చోండీ... నువ్వూ కూర్చోమ్మా దుర్గా" అంటూ సాదరంగా చెప్పి సోఫా చూపించింది సౌరభ.

సౌరభ అలా చెప్పిన మీదట, వాళ్ళిద్దరూ సోఫాలో కూర్చోబోతుండగా ఉత్తేజ్ గబగబా దగ్గరకు వెళ్ళి "ఆఫీస్‌లో మాట్లాడుకుందాంలే వెంకటేశ్వరరావు" అనన్నాడు!!

పైకి ఆ మాట మామూలుగానే అన్నా చెప్పలేని చిరాకూ, జుగుప్సా అతని ముఖంలో స్పష్టంగానే కనిపిస్తుండడం చూసి అవాక్కయిపోయింది సౌరభ!

వెంకటేశ్వరరావూ, దుర్గా వెళ్ళిపోగానే అడిగింది సౌరభ.

"ఏవిటండీ? ఆ అమ్మాయిని చూడగానే ఒకలా ఐపోయారేంటి? కనీసం వాళ్ళను కూర్చోనుకూడా కూర్చోనీయలేదు?"

"ఆ పిల్ల నోరు చూశావా? హేర్‌లిప్ అది? ఎంత వికారంగా వుందో చూశావా? మోస్ట్ అన్‌సైట్లీ!! నాకసలు వాళ్ళను చూస్తేనే కంపరం, రోత... అ...లె..ర్జీ!!"

కొరడాదెబ్బ ఛెళ్ళున ముఖంమీద పడ్డట్టుగా ఉలిక్కిపడింది సౌరభ! ఇలాంటి అంగవైకల్యంతో బాధపడే జీవితాల్లో ఆత్మవిశ్వాసపు వెలుగురేఖల్ని పండించేలా ప్రభావితం చేసే హృద్యమైన కథనల్లిన ఈయనేనా ఇలా మాట్లాడుతోంది!?

"మరా కథలో మీర్రాసినదంతా..."

దానికతడు ఓ నవ్వు నవ్వి "అవన్నీ కథలవరకేపరిమితం. పోటీలో బహుమతి రావడం కోసం అలాంటి ఇతివృత్తాల్ని ఎన్నుకునీ, దానిలో కాసిని అభ్యుదయభావాలూ, స్ఫూర్తినిచ్చే సంఘటనలూ గుప్పించి, ఒక ట్విస్టులో ముగిస్తాం. కథల్లో వ్రాసే నీతిసూత్రాలూ, ఆదర్శభావాలూ గట్రా మనమూ పాటించితీరాల్సిందేనన్న రూలేం లేదుగా?"

భర్తలో ఓ 'వికృతమైన కోణాన్ని' చూసిన షాక్‌కో ఏమోగానీ సౌరభకు కళ్ళు తిరుగుతున్నట్లుగా అయి, తూలి పడిపోయింది!! తన తండ్రి ప్రవర్తనకి కోపం వచ్చిందనుకుంటాను, కడుపులోని బిడ్డకూడా బయటికొచ్చేసే ప్రయత్నం మొదలుపెట్టాడు!!!

** ** **

హాస్పిటల్ డెలివరీ రూమ్‌నుండి బయటికొచ్చిన డాక్టర్ స్నేహలతగారిని అడిగాడు ఉత్తేజ్ ఆత్రంగా

"బాబా? పాపా? డాక్టర్?"

"బాబే బొద్దుగా ఆరోగ్యంగా వున్నాడు. కంగ్రాట్స్"

"సౌరభ కెలావుంది?"

"షి ఈజ్ ఓకే. కానీ...

డాక్టరు తటపటాయింపుతో, ఉత్తేజ్ మనసు ఏదో కీడు శంకిస్తోంది.

"ఏమైందండీ. ఎనీథింగ్ వెంట్ రాంగ్? సౌరభకు..."

"సౌరభ గారికేం కాలేదు. బాబుకే... కన్‌జెనెటల్ హేర్‌లిప్!! అయామ్‌సారీ"

వేల టన్నుల ఆర్‌డిఎక్స్ పేలుడు పదార్థం తనమీదనే విస్ఫోటనం చెందినట్లుగా చలించిపోయాడు ఉత్తేజ్! డాక్టర్ చెప్పిన ఆ మాట అతనికెంత షాక్ ఇచ్చిందంటే, కొన్ని క్షణాలు అతని గుండె కొట్టుకోవడం ఆగిపోయినట్లయింది. అంత బాధలోనూ, అతడికి ఆ ఉదయం అతడన్న మాటలు గుర్తొచ్చాయి.

"నాకసలు వాళ్ళను చూస్తేనే కంపరం... రోత... అ–లె–ర్జీ."

"అవన్నీ కథలవరకే పరిమితం. పోటీలో బహుమతి రావడం కోసం అలాంటి ఇతివృత్తాల్ని ఎన్నుకుని..."

ఉన్నట్టుండి అతడి కన్నుల్లోకి కన్నీళ్ళు చిప్పిల్లాయి. అది బాధవల్లో లేక ఓ రకమైన పశ్చాత్తపం వల్లనో సరిగా తెలీడంలేదు.

"బాబుకి స్నానం చేయిస్తున్నారు. అయ్యాక వెళ్ళి చూడండి" డాక్టర్ స్నేహలత అక్కడ్నుంచి వెళ్ళిపోగానే, అతడు గదిలోకి అడుగుపెట్టాడు.

సౌరభ పడుకుని వున్న బెడ్ దగ్గరకు వెళ్తుంటే ఏదో అపరాధ భావన తొలిచేస్తున్నట్లుగా వుంది ఉత్తేజ్‌కి.

"అమ్... అయామ్ సారీ సౌరభా! ఉదయం

వెంకటేశ్వరరావు కూతుర్ని చూసి ఛీత్కారంగా మాట్లాడినందుకేనేమో దేవుడు మనకీ శాపాన్నిచ్చాడు. ప్రొద్దున నేనన్న మాటలు...!! ఛ!! అయామ్ ఆఫుల్లీ సారీ..."

"ఛ... ఛ... ఊరుకోండి. ఇప్పుడేం కొంపలు మునిగిపోయాయనీ అంత ఫీలవుతున్నారు. మంచి ప్లాస్టిక్ సర్జన్‌కి చూపిస్తే సరైపోతుంది" సౌరభ భర్త చేతిని పట్టుకుని చెప్పింది.

సరిగ్గా అప్పుడే నర్స్, బాబుని తీసుకొచ్చి ఊయల్లో వేసింది!!

అప్పుడు చూశాడు ఉత్తేజ్ తన కన్నబిడ్డవంక!

మెరుస్తున్న నల్లటి ఒత్తైన జుట్టు, తెల్లటి నుదురు, ఇంకా పూర్తిగా విచ్చుకోని మొగ్గల్లాంటి కళ్ళు, సూదిగా కొసదేలిన చిన్ని ముక్కు...

ఆ ముక్కు క్రింద...

వణుకుతున్న గుండెల్ని అతిప్రయత్నం మీద అదుపుచేసుకుంటూ చూశాడు ఉత్తేజ్!

ఎర్రగా పండిన దానిమ్మ గింజల్లాంటి బుల్లి బుల్లి పెదాలతో తీర్చిదిద్దినట్లున్న అందమైన



నోరు!!

సంతోషంతో అతడి కళ్ళు మెరిశాయి!

"మరి డాక్టరుగారు అలా చెప్పారు...?!"

"మీకో షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని నేనే అలా చెప్పమని డాక్టరుగార్ని కోరాను. ఉదయం మీరన్న మాటల్ని బట్టి మీ స్వభావం అర్థమైంది. చాలా బాధేసింది. జన్యుసంబంధమైన ఏ కారణాలచేతో అవలక్షణాలతో పుట్టి అందవికారంగా వుండే మనుష్యుల్ని చూసి జాలిపడటం, మనకు చేతనైన 'సపోర్ట్' ఇవ్వడం మాని, వాళ్ళంటే రోత, అలర్జీ అంటూ అసహ్యించుకుని వాళ్ళల్లోని న్యూనతాభావాన్ని మరింత పెంచేలా ప్రవర్తించడం మానవత్వం కాదనిపించింది. ఎలాంటి కురూపితనాన్ని చూసి మనం చీదరించుకుంటున్నామో, అలాంటి కురూపితనం మన కన్నబిడ్డలకే వస్తే మనం ఎంత తల్లడిల్లిపోతామో, వాళ్ళను గురించి మనం 'పాజిటివ్'గా ఎలా ఆలోచిస్తామో మీకు తెలిసేలా చేసేందుకు ఈ సందర్భాన్ని వాడుకున్నాను.

మీలో ఓ మంచి మార్పు రావాలనే ప్రయత్నంగా డాక్టరుగారితో నేనే అలా చెప్పమన్నాను."

సౌరభ చెప్పింది విన్నాడు ఉత్తేజ్. రెండు క్షణాల తర్వాత, భార్య నుదుటిమీద ముద్దు పెట్టుకుంటూ మెల్లిగా చెప్పాడు 'నీ ప్రయత్నం వృధాకాలేదు సౌరభా! థాంక్యూ!!'

○○


*'DIWALI' GREETINGS TO ALL OUR STUDENTS AND THEIR PARENTS*

**RAGHU TUTORIALS**

JAIL ROAD,
VISAKHA-2,
Ph: 60050
69676

OFFERS COACHING FOR
I.I.T., A.I.I.M.S. & EAMCET

**RAGHU RESIDENTIAL JUNIOR COLLEGE**

JUNIOR & SENIOR INTERMEDIATE
M.P.C. AND Bi.P.C. ONLY
TELUGU & ENGLISH MEDIUM

*HOSTEL FACILITY AVAILABLE*

DIRECTOR: **RAGHU KALIDINDI** A.M.I.E